తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | శుక్రవారం | 03 - 07 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 2

# ప్రజాసేవలో శాలిగౌరారం లయన్స్ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు

- ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ మోహన్‌రావు
- పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు
- శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**ప్రజావారధి/శాలిగౌరారం**

నిరుపేదలు, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తున్న శాలిగౌరారం లయన్స్ క్లబ్‌కు ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు ఉందని లయన్స్ క్లబ్ ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ (ఎఫ్‌ఎంసీ) చైర్మన్ లయన్ తీగల మోహన్ రావు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమృతపల్లి కోటేశ్వరరావు అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ 4వ చార్టర్ నైట్, 5వ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం శాలిగౌరా రంలో నిర్వహించారు. క్లబ్ నూతన అధ్యక్షుడి గా నిమ్మల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా కప్పల శ్రీకాంత్, కోశాధికారిగా మురారిశెట్టి కరుణాకర్‌లతో పాటు నూతన కార్యవర్గ సభ్యులతో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమృతపల్లి



కోటేశ్వరరావు ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాభావంతో సమాజా నికి అండగా నిలవడమే లయన్స్ క్లబ్ లక్ష్య మని, పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవా రికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను మరింతగా



విస్తరించాలని సూచించారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఎక్కడ సేవలు అవసరమో గుర్తించి వెంటనే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలవా లని పిలుపునిచ్చారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ గత నాలుగేళ్లుగా చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందాయని పేర్కొన్నారు. కంటి వైద్య శిబిరా లు, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమా లు, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస అవగాహన తరగతులు వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలన్నారు. నల్లగొండ జిల్లా సహకార అధికారి పాథ్యా నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లాలో ఆదర్శంగా నిలవాలన్నారు. నూతన అధ్యక్షుడు నిమ్మల ఆంజనేయులు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి లయన్స్ క్లబ్ ఆశయాలకు అనుగుణం గా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫాస్ట్ జిల్లా గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి, జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ సతీష్‌కుమార్ కోడే, సెకండ్ వైస్ గవర్నర్ గుడిపూరి వెంకటేశ్వర రావు, జిల్లా జీఎల్‌టీ కోఆర్డినేటర్ శివశంకర్ సింహాద్రి, జీఎస్‌టీ కోఆర్డినేటర్ బాచుపల్లి రవీందర్‌రావు, జిల్లా క్లబ్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినే టర్ తుమ్మలూరి మురళీధర్‌రెడ్డి, రీజన్ చైర్మన్ తోట శ్యాంప్రసాద్, జోన్ చైర్మన్ డెంకెల సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, డిప్యూటీ జీఎల్‌టీ కోఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి, డీసీ సభ్యులు గుజలాల్ శేఖర్‌బాబు, బాణాల రాంరెడ్డి, రాం మోహన్‌రావు, రేపాల సతీష్, బాపురెడ్డి, శివప్రసాద్, మహేందర్‌రెడ్డి, దామెర్ల శ్రీనివాస్, గుండు పరమేష్, రామడుగు వెంకట్రామశర్మ తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
శుక్రవారం



# స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేత



**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్ 10వ తరగతి స్నేహితురాలు వసంత భర్త శ్రీను చనిపోగా తోటి స్నేహితులు అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న స్నేహితులు తొండ్లాయి గ్రామంలో పిట్టల వసంతను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కష్టాల్లో ఉన్న స్నేహితురాలికి సాయం చేసిన స్నేహితులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఎడ్లయాకు, బీసు వెంకటేష్, అద్దంకి రమేష్, కడమంచి ధనంజయ్, కందుల కవిత, ఎండి.మలాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



- ఈనెల 10వ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు

**ప్రజావారధి/మోత్కూరు**

విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు డిమాండ్ చేశారు. మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, ఆ నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పేద, మధ్య తరగతి విద్యార్థులను ప్రైవేట్ కాలేజీలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. స్కాలర్ షిప్ బిక్ష కాదని, విద్యార్థుల హక్కు అన్నారు. మోత్కూరు ప్రభుత్వ కాలేజీలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, మరుగుదొడ్లు నిర్మించాలని, తాగునీరు, ఫర్నీచర్, విద్యుత్ తదితర వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు పాఠశాలలు, కాలేజీ వెళ్లే సమయానికి గ్రామాల నుంచి మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. విద్యార్థుల భద్రత కోసం కాలేజీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మోత్కూర్ మండల నాయకులు రోహిత్, చరణ్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

